GSTIN:36FDKPS1308P1ZX

టి-మీడియా

T MEDIA

సామాజికం ... ప్రజల పక్షం...

epaper,www.tmedia.net.in YouTube facebook







## టీమీడియా ప్రత్యేక సంచిక



# మన చేతుల్లో మన ఆరోగ్యం

ప్లాస్టిక్ భూతం వల్ల గాలి, నీరు, నేల సర్వం కలుషితమైతుండటంతో సమస్త జీవజాతులకు ముప్పు పొంచి ఉన్నది. ప్లాస్టిక్ వినియోగం వల్ల ప్రజలు అనరోగ్యాల భారీన పడుతుండటమే కాకుండా క్యాన్సర్ కాటుకు సైతం గురైతున్నారు. నిత్యం వాడే కవర్ల నుంచి విష రసాయనాలు శరీరంలోకి చేరి హార్మోన్ల అసమతుల్యత, కిడ్నీల వైఫల్యానికి దారి తీస్తున్నవి. వేల ఏళ్లు మట్టిని కలుషితం చేసి, నేల సారాన్ని హరించే ఈ ప్లాస్టిక్ వ్యర్థాలు భూమి, జీవరాశులను నాశనం చేస్తున్నాయి. జలచరాలకు ముప్పుగా మారి సముద్రాలను కలుషితం చేస్తున్న ఈ 'ప్లాస్టిక్ విష చక్రం' పిల్లల ఆరోగ్యానికి సైతం పెను ప్రమాదంగా మారింది. అయితే, ఈ ముప్పునకు బలమైన సహజ పరిష్కారం జూట్ బ్యాగులను ఉపయోగించటం. దృఢమైన, పునర్వినియోగ జూట్ బ్యాగులతో ఆరోగ్యకరమైన భవిష్యత్తు సాధ్యమవుతుంది. చిన్న మార్పుతో జీవితాల్లో మంచి ఫలితం సాధించొచ్చు. ప్లాస్టిక్‌కు పుల్ స్టాప్ పెట్టి జూట్ బ్యాగులను వినియోగించటం ద్వారా పర్యావరణాన్ని రక్షించుకోవటంతో పాటుగా ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చు. ప్రభుత్వ ప్రోత్సహాకాల ద్వార కొంతమంది, స్వచ్ఛంధంగా మరికొంతమంది జూట్ బ్యాగులను తయారు చేస్తూ పర్యావరణ పరిరక్షణకు పాటు పడుతున్నారు. ఖమ్మం నగరంలోనూ శ్రీహన్విక జూట్ వరల్డ్ లో జూట్ బ్యాగుల తయారీ యూనిట్ నడుస్తున్నది. ఈ యూనిట్ లో అందమైన, ఆకర్షణీయమైన డిజైన్లతో కూడిన జూట్ బ్యాగులు అందుబాటులో ఉండటం గమనార్హం. **టీమీడియా, ఖమ్మం జిల్లా బ్యూరో :**

- **ప్రకృతి మిత్రులు జూట్ బ్యాగులు**
- **ప్లాస్టిక్ వినియోగంతో విరివిగా రోగాలు**
- **భారీగా నమోదైతున్న క్యాన్సర్ కేసులు**
- **సమస్త జీవజాతులకు సైతం ముప్పు**
- **జూట్ బ్యాగులతో ఆరోగ్యకరమైన భవిష్యత్తు**
- **పర్యావరణ పరిరక్షణకు సహజ పరిష్కారం**
- **జూట్ సంచుల వినియోగానికి పెరుగుతున్న ప్రాధాన్యత**
- **ఖమ్మం నగరంలోనూ జూట్ బ్యాగుల తయారీ యూనిట్**
- **శ్రీహన్విక జూట్ వరల్డ్ లో ఆకర్షణీయమైన డిజైన్లతో అందుబాటులో బ్యాగులు**




### పెరుగుతున్న రోగాలు

ప్లాస్టిక్‌లో ఉండే హానికర రసాయనాలు మన ఆరోగ్యానికే కాదు, నేలకూ ప్రమాదకరం. నిత్యం వాడే కవర్ల నుంచి విష రసాయనాలు శరీరంలోకి చేరి హార్మోన్ల అసమతుల్యత, కిడ్నీల వైఫల్యం వంటి దీర్ఘకాలిక సమస్యలకు దారి తీస్తున్నవి. ఈ కారణంగానే క్యాన్సర్ కేసులు భారీగా నమోదవుతున్నవి. ఈ ప్లాస్టిక్ విష చక్రం పిల్లల ఆరోగ్యానికి ఎంత ప్రమాదమో చెప్పనక్కర్లేదు. అంతేకాకుండా పాలిథీన్ కవర్ల వల్ల మట్టి పటుత్వం తగ్గి, భూమిపై భారం ఎక్కువైతున్నది. వేల ఏళ్లు మట్టిలో ఉండి, నేల సారాన్ని హరించి వేస్తున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు నదులు, సముద్రాలలో పేరుకుపోయి జలచరాలకు ప్రాణాంతకంగా మారాయి. ప్లాస్టిక్ చెత్తను తిని చేపలు, తాబేళ్లు చచ్చిపోతున్నాయి.

### మార్పు అవసరం

పర్యావరణానికి అతిపెద్ద ముప్పుగా పరిణమించిన ప్లాస్టిక్ వాడకాన్ని తక్షణమే నిలిపివేయాల్సిన అవసరం ఉన్నది. ఒక్కసారి వాడి పారేసే ప్లాస్టిక్‌కు బదులు, పర్యావరణ హితమైన జూట్ సంచులను వినియోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు బాటలు వేయగలం. ప్లాస్టిక్ భూతం భూమి, జీవరాశిని నాశనం జేస్తున్నది, అందుకే జూట్ బ్యాగులు వాడటం మనందరి తక్షణ కర్తవ్యం కావాల్సిన అవసరమున్నది. ఒక చిన్న మార్పుతో జీవితాల్లో మంచి ఫలితం సాధించవచ్చు. ప్లాస్టిక్ కాలుష్యానికి అడ్డుకట్ట వేసి, జూట్‌తో ఆరోగ్యకరమైన భవిష్యత్ ను నిర్మించుకోవచ్చు. ఈ జూట్ బ్యాగులు బలంగా ఉండి, ఎక్కువ బరువు మోస్తాయి. అంతేకాదు, మంచి మంచి డిజైన్లతో ట్రెండీగా కూడా కనబడుతాయి. ఇగ ప్లాస్టిక్‌కు చెక్ పెట్టి జూట్‌ను ఆదరించడం జీవజాతి ఆరోగ్యానికి రక్షణ కవచం.

### వందలకు కవర్లకు జూట్ బ్యాగ్ సమానం

ప్లాస్టిక్ కవర్లు ఉచితంగా, తక్కువ ధరకు వస్తుండగా, జూట్ బ్యాగులకు కాస్త రేట్ ఎక్కువగానే ఉంటున్నాయి. అయితే ఒక్క ప్లాస్టిక్ కవరును ఒక్కసారి వాడి పారేస్తం. కానీ ఒక్క జూట్ సంచిని అయితే వందల సార్లు, ఏండ్లకేండ్లు వాడగలుగుతం. అందుకే ఒక్క జూట్ సంచి వాడకం వందల ప్లాస్టిక్ కవర్లను వాడకుండా ఆపినట్లయితది. ఈ దృఢమైన, పునర్వినియోగ జూట్ బ్యాగులను మనం అలవర్చుకుంటే, ప్లాస్టిక్ వ్యర్థాల సమస్య భారీగా తగ్గుతది. ఈ జూట్ బ్యాగులు జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు బాగా పనిచేస్తాయి. మన భవిష్యత్తు తరాల కోసం ప్లాస్టిక్‌ను నిషేధించాలి. ఇంటి నుంచి చిన్న జూట్ సంచి తీసుకెళ్తే, ప్లాస్టిక్ వాడకంలో స్వయం-నియంత్రణ అలవడుతది. జూట్ బ్యాగలను ఎంచుకోవడం ప్రతీ పౌరుడి బాధ్యత కావాలి. జూట్ బ్యాగులను వాడితేనే మన నేలను మనం కాపాడుకోగలుగుతం. అంతేకాకుండా జూట్ సంచులను మనం ఎక్కువగా వాడటం ద్వారా జనపనార పంటకు మంచి డిమాండ్ పెరుగుతది. దీని వల్ల అన్నదాతలకు మంచి లాభాలు వస్తాయి. వారికి ఆర్థికంగా చేయూత దొరుకుతది. అంతేకాదు, ఈ జూట్ బ్యాగులు జేసే కుటీర పరిశ్రమలకు, మహిళా గ్రూపులకు కూడా మంచి ఉపాధి దొరుకుతది.



### అందరి భాగస్వామ్యంతోనే ప్లాస్టిక్ నివారణ

వేడి వేడి ఆహారాన్ని ప్లాస్టిక్ కవర్లలో ప్యాక్ జేయడం చాలా ప్రమాదకరం. వేడి వల్ల ఆ ప్లాస్టిక్‌లో ఉన్న రసాయనాలు కరిగి ఆహారంలో కలిసిపోతయి. ఇట్ల రసాయనాలు కలవకుండా, ఆరోగ్యకరమైన భోజనాన్ని తీసుకెళ్లాలంటే, ప్రత్యామ్నాయ వస్తువులను ఎంచుకోవాలి. ప్లాస్టిక్ వల్ల ఉత్పన్నమవుతున్న వ్యాధులు తగ్గాలంటే, మనం వాడే సంచిని మారిస్తే సరిపోతది. ప్రభుత్వం, ప్రజలు అందరి భాగస్వామ్యంతోనే ప్లాస్టిక్ లేని సమాజాన్ని నిర్మించవచ్చు. జూట్ వినియోగానికి అధిక ప్రాధాన్యతనివ్వాలి. మన అలవాట్లల్లో చిన్న మార్పు జేసుకుని, ప్లాస్టిక్ వినియోగాన్ని ఆపేస్తే, మనం మన భవిష్యత్ తరాలకు పచ్చని భూమిని వారసత్వంగా అందించగలుగుతం. ఈ జూట్ బ్యాగులను మళ్లీ మళ్లీ వాడగలుగుతం, మట్టిలో కలిసిపోతది. అందుకే ఇది భూమికి నిజమైన స్నేహితుడు జూట్ బ్యాగులు.

### ఖమ్మం నగరంలో శ్రీహన్విక జూట్ వరల్డ్

ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, జూట్ బ్యాగులను వినియోగించాలని ప్రభుత్వాలు, అధికారులు, పర్యావరణ వేత్తలు సూచనలు చేస్తున్న నేపథ్యం మరియు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలనే ఆలోచనతో ప్రజలు జూట్ బ్యాగులను వినియోగిస్తున్నారు. దేశం, రాష్ట్రంలోని అనేక పట్టణాల్లో బ్యాగుల తయారీ యూనిట్లు రన్ అయితున్నాయి. ఖమ్మం నగరంలోనూ శ్రీహన్విక జూట్ వరల్డ్ లో జూట్ బ్యాగులను తయారు చేసి అమ్మకాలు చేస్తున్నారు. ఈ తయారీ యూనిట్ ద్వారా ఆర్డర్లపై బ్యాగులను తయారు చేసి ఇస్తున్నారు. ఖమ్మం నుంచే కాకుండా పక్క రాష్ట్రాలు, విదేశాల నుంచి సైతం ఆర్డర్ వస్తుడటం విశేషం. కొంతమంది తమ ఇళ్లలో జరిగే శుభకార్యాలు, పెళ్లి పత్రికలను ఇలాంటి జ్యూట్ సంచులపై ముద్రించి బంధువులకు అందజేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. సంచులపైన పెళ్లి పత్రికలు ముద్రిస్తున్నారు. కంపెనీలు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ సభలు, సమావేశాల్లో సైతం జూట్ బ్యాగులను గిఫ్టులుగా ఇవ్వటం లేదా వా డకం చేస్తున్నారు.

### ఆరుణ కు 'గ్రీన్ చాంపియన్' అవార్డు

ఉన్నత చదువులు చదివి, జాబ్ ను వదిలేసి, భర్త ప్రోత్సాహంతో పర్యావరణ పరిరక్షణకు శ్రీహన్విక జూట్ వరల్డ్ ను స్థాపించి జూట్ బ్యాగులను తయారు చేస్తూ కొంతమందికి ఉపాధి ఇవ్వటంతో పాటు ప్రజల ఆరోగ్య రక్షణ కోసం కృషి చేస్తున్న శ్రీహన్విక జూట్ వరల్డ్ నిర్వాహకురాలు పాకాలపాటి ఆరుణను ప్రజలు, పర్యావరణ వేత్తలు, అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందిస్తున్నారు. పర్యా వరణ పరిరక్షణకు ఆమె చేస్తున్న కృషి గుర్తిం చిన డీఆర్డీఏ అధికారులు ఆరుణ పేరును 'గ్రీన్ చాంపియన్' అవార్డుకు సిఫారసు చేశారు. అవార్డు వరించటంతో మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా అరుణ ఆ గ్రీన్ చాంపియన్ అవార్డు అందుకొన్నారు. ఈ సందర్భంగా కొండా సురేఖ అరుణను ప్రత్యే కంగా అభినందించారు.




### మన ఆరోగ్యం.. మన చేతుల్లోనే : పాకాలపాటి ఆరుణ

నేను ఎంఎస్సీ కెమిస్ట్రీ పూర్తి చేశాను. వివాహం చేసుకొని జాబ్ చేసిన. కానీ నాకు జాబ్ ఆత్మసంతృప్తి నివ్వలేదు. రోజురోజుకు పెరుగుతన్న ప్లాస్టిక్ వినియోగంతో ప్రజలు అనారోగ్యం భారీన పడుతున్న విషయాన్ని గమనించి బాధపడ్డాను. ప్లాస్టిక్ వాడకం తగ్గించాలంటే ఏమి చేయాలా అని ఆలోచించి జూట్ బ్యాగుల తయారీ యూనిట్ ప్రారంభించాను. ప్రజల్లో అవగాహన కల్పిస్తూనే అమ్మకాలు చేస్తున్నాను. ప్రజల నుంచి మంచి ఆధరణ లభిస్తున్నది. ఖమ్మం నగరంలోని మహిళా మార్ట్, ఇతర షాపులు, టీడీపీ ఆఫీసు దగ్గరంలోని మార్కెట్ లో సొతం జూట్ బ్యాగులు అందుబాటులో ఉన్నాయి. ఈ బ్యాగులను ఆర్డర్లపై ఇతర దేశాలకు సైతం సప్లై చేస్తున్నాం. అంతేకాకుండా కాలేజ్ లు, ఆస్పత్రులు, ప్రైవేట్ సంస్థల వారు ఆర్డర్లు ఇచ్చి తయారు చేయించుకుంటున్నారు. పంక్షన్లలో జూట్ బ్యాగులను గిఫ్ట్ గా ఇవ్వడం కూడా ట్రెండ్ గా మారుతున్నది. కొంతమంది బ్యాగులపైనే పెళ్లి పత్రికలను ముద్రించుకొని బంధువులకు ఇస్తున్నారు. ఇలా కొంతమంది ప్రజలు జూట్ బ్యాగుల కొనుగోలుకు ఆసక్తి చూపుతుండగా, మరి కొంత మంది ప్రజలు మాత్రం రేట్ కారణంగా అనాసక్తి చూపుతున్నారు. అయితే ఉచితంగా, తక్కువ ధరకు వచ్చే ప్లాస్టిక్ కవర్ల వల్ల ప్రజలు అనారోగ్యాలు భారీన పడుతారు. జూట్ బ్యాగ్ ద్వారా ఆరోగ్యాలను రక్షించుకోవచ్చు. మనం ఆరోగ్యంగా ఉండటమనేది మన చేతుల్లోనే ఉన్నదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.